# అపార్థం

శ్రీ చిత్రజల్లు శ్రీరామమూర్తి

నిర్మల నెమ్మదిగా అడుగులువేస్తు వయ్యారంగా ఆనంద్ రూమ్‌దగ్గరకు వచ్చింది. తలుపులు దగ్గరకువేసి ఉన్నాయి. గబుక్కున లోపలకు వెళ్ళబోయింది.

'నన్ను మర్చిపోయావా?' ఒక స్త్రీకంఠం

'నిన్నెట్లా మరిచిపోతాను! కమలా' అని నవ్వు – ఆ కంఠం సుపరిచితమైనదే – ఆ కంఠం ఎవరిదో కాదు – తను మనసార ప్రేమించి, తన హృదయకుసుమాన్ని అర్పించిన ప్రేమమూర్తి ఆనంద్‌ది.

ఆ మాటలు వినలేకపోయింది ఇక నిర్మల. తాను విన్నమాటలు నిజమేనా? కలకనడంలేదు కదా! తెలియకుండానే ఆమెకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. గిరుక్కున వెనకకు తిరిగింది. తిరుగు ముఖం పట్టింది. ఇంకా ఏదో మాటలు ఆనంద్ రూమ్‌లోంచి వినబడేవే గాని మనసు వికలమై పోయిన నిర్మల అక్కడ నిలబడలేక పోయింది. లోకమంతా శూన్యంగా కనబడుతోంది తన అమూల్య నిక్షేపాన్ని ఎవరో దోచుకున్నట్లనిపిస్తోంది ఆనంద్ ఇట్లా నన్ను నమ్మించి మోసంచేస్తాడని అనుకోలేదు. ఇట్లా ఇంక ఎంతమందిని మోసం చేస్తున్నాడో? ఛీ! ఇటువంటి దుర్మార్గుణ్ని పెళ్ళిచేసుకోవడం కంటే రాత్రి నాన్నగారు చెప్పిన సంబంధం ఒప్పుకోవటం నయం. ఇట్లా ఆలోచనలతో సతమతమవుతూ ఇంటికిజేరి మంచముమీద వాలిపోయింది – నిర్మల.

◆ ◆ ◆

'ఆనంద్ ఆలోచనలన్నీ నిర్మలమీదే ఉన్నాయి ప్రొద్దున్నే ఎనిమిది గంటలు కల్లా వస్తానన్న నిర్మల ఎందుకురాలేదా' అని అతను ఆత్రుతపడుతున్నాడు.

'ఏమిటన్నయ్యా ఆలోచిస్తున్నావు?' అంది కమల

'ఏమీ లేదు!' అన్నాడు ముభావంగా! కానీ మిన్నాళ్లకు కలుసుకున్న చెల్లెలు కమల ముఖంలోకి చూస్తుంటే కమలతో తన పరిచయమంతా గుర్తుకు రాసాగింది.

ఆనంద్ యస్. యస్. యల్. సి. స్వగ్రామములోనే చదువుకొన్నాడు. అప్పుడు ఆ ఇంట్లో అమ్మ తానూ వుండేవాళ్ళు. పక్క ఇంట్లో కమలవాళ్ళు ఉండేవారు. కమలతండ్రికి చిన్న బట్టలషాపు ఉండేది. తనకు తండ్రి రెండోయేటనే పోయాడు ఐతే ఆయన పది ఎకరాల మాగాణి సొంతయిల్లు వదలడంవలన ఆ ఆస్తిమీద వచ్చే ఆదాయముతో నిశ్చింతగా గడిపేవాళ్ళు. కమలకంటే తాను రెండు సంవత్సరములు పెద్దవాడు, కమల ఎప్పుడు తన్ని అన్నయ్యా అనేది. తనకు చెల్లెలులేదు. కమలకు తమ్ముళ్లు చెల్లెళ్లే తప్ప అన్నయ్యలేడు. అందువలన ఆనందు కమలను చెల్లెలుగా ఆమె అతన్ని అన్నగా భావించుకునేవాళ్లు.

ఒక రోజున అమ్మ పట్నంకి పొరుగూరు వెళ్లింది. ఆ రాత్రి తనకు అకస్మాత్తుగా చలి జ్వరము వచ్చింది. ఆ రాత్రిపూట తను చలిజ్వరముతో బాధపడుతుంటే చూచి పడు కున్నవాళ్ళు లేరు. అటువంటి సమయములో కమల ఆమె తల్లి తన దగ్గరకు వచ్చి ఏవో తమకు తెలిసిన మందులువాడి తనని కనిపెట్టి వున్నారు. తమ పరిచయం మరింత పెంపొంద డానికి ఆ సంఘటనే కారణం, తమ స్నేహం కొన్ని అపార్థాలకు దారితీసినా వారి అన్నా చెల్లెల అనుబంధం తగ్గలేదు.

తరువాత తాను యస్. యస్. యల్. సి. ముగించుకొని పైచదువులకు విడవలేక విడవలేక కమలనువదలి పట్నం వచ్చేశాడు. తనతోబాటు తన తల్లికూడా వచ్చేసింది. కాని కొంత కాలానికి అక్కడే చనిపోయింది. ఇక పొలం వ్యవహారములన్నీ మామయ్య చూస్తూవుండే వాడు మామయ్యకి ఒక కూతురు వుండేది. ఆమెను తనకుఇచ్చి చెయ్యాలని ఆయన సంకల్పం. నాన్న పోయినప్పటినుంచీ తమను కనిపెట్టుకుని చూస్తున్న మామయ్యతో అతను నిర్మల అనే మరో స్త్రీమీద ప్రేమించుకున్నట్లు చెప్పలేకపోయాడు చెబితే మామయ్య తనను విశ్వాస ఘాతకుడిగా అనుకుంటాడు. అప్పుడు మన నాన్న పోయి నప్పటినుంచి తమను కనిపెట్టుకున్నాడు మామయ్య.

నిర్మల విషయము ఎట్లా చెప్పాలా అని ఆలోచిస్తున్నాడు. నిర్మలది ఆ గ్రామమే. కమల మామయ్యకు నిర్మల కుటుంబం సంగతి తెలుసు కానీ తనకూతుర్ని కాదని నిర్మలను చేసుకోవ

(తరువాయి 22 వ పేజీ)

## గ్రంథ సమీక్ష

(20 వ పేజీ తరువాయి)

బాటు ధనాన్ని కోరడం ఏం న్యాయం?'

"అత్యధిక ద్రవ్యము వెచ్చించి కొన్న వరుని పై స్త్రీకే మాత్రమేమిను హక్కు లేకపోవుట విచారకరమైనది ఒక్కొక్క ప్రశ్న చూస్తుంటే గుండెల్ని పట్టి పిండేస్తుంది!

కేవలం ప్రశ్నలే కాదు. వరకట్న దురాచారాన్ని సమూలంగా నిర్మూలించడానికి గల విధానం కూడ సూచించబడింది. అంతే కాదు. అసలు కట్నం అంటే ఏమిటి?— అనే నిర్వచనం దగ్గరినుంచి, ఆ ఆచారం ఎప్పుడు ఎక్కడ, ఏవిధంగా పుట్టి దిన దిన ప్రవర్ధమానమై; ప్రపంచంలో అన్ని దేశాల్లోకి వ్యాపించి మానవ జీవితాల్ని ఏ విధంగా బలికొంటూ వున్నదీ విపులంగా వివరించబడింది.

మానవ కల్యాణం కాంక్షించి, ప్రబోధించినది కాబట్టే మంచిపుస్తకం అంటున్నాను. ఇలా అనడంలో అత్యుక్తిగాని, అతిశయోక్తిగాని లేదు. ఒక మాటలో ప్రతి విద్యార్థి(ని) విధిగా చదవవలసిన గ్రంథం

కనీసం స్కూలుకు ఒక విద్యార్థి చొప్పున "నేను కట్నం లేకుండా పెళ్ళిచేసుకుంటాను' అని ప్రతిజ్ఞ చేసి (సభలో కాదు - హృదయంలో) నిలబెట్టుకున్నవాడు యీ వ్యాసం ఉద్దేశం ఫలించినట్లే!

మరి రచయిత ఎంత సంతోషిస్తారో?

"శేషుమీద విశ్వాసం మనకుంటే ఈనాటి ప్రాణం నిలవడమే కాదు; రేపటి బంగారు భవిష్యత్తు కలుగుతుంది. కనుక రేపటికయినా మన మాట చేతల [illegible] గుణగణాలు సమసిపోగ [illegible]" అని ముగిస్తూ యువలోకంపై తమకున్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కనుకనే అంటున్నాను—
రచయిత పోసిన ప్రాణం
రేపటి బంగారుతోనే నడుంకట్టి
పదండి ముందుకు
పదండి తోసుకు—

— మంత్రిప్రగడ

చదవండి! చదవండి!!

★ సాధన ★

(మాస పత్రిక)

ప్రచురణ భారతీ రచయితల సమితి
ఆంధ్ర ప్రదేశ్

విడిప్రతి .25 న.పై.
సాలుచందా రు 3—

అరండల్ పేట :: గుంటూరు—

## అపార్థం

(9 వ పేజీ తరువాయి)

డానికి అంగీకరిస్తాడా? 'ఏమిటన్నయ్యా అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు' రాబోయే వదినగురించా' కమల కిలకిల నవ్వింది. ఆనంద్ నవ్వుతూ కమలవంక చూచాడు ఆమెకూ పెళ్ళిఅయింది ఇద్దరు పిల్లలట.

'ఇక వెళ్ళొస్తాను అన్నయ్యా' అంది కమల నిర్మల గురించిన ఆలోచనలను అరికట్టలేని ఆనంద్ సరే అని నెమ్మదిగా తల ఊపాడు ఆనంద్

రెండు రోజులయినా నిర్మల రాలేదు. పనుల వత్తిడి మూలానా తానూ నిర్మలను కలుసుకోలేకపోయాడు. అంతేకాక అర్జంటు పనిమీద వున్నపళంగా పట్నంవెళ్ళి పదిరోజులువుండి పోవలసి వచ్చింది. నిర్మలకు రెండు మూడు ఉత్తరాలు వ్రాశాడు. కానీ జవాబు రాలేదు. పట్నంలో వ్యవహారం పూర్తిచేసుకుని ఇంటికి రాగానే నిర్మల ఇంటికి వెళ్ళాడు. నిర్మల యింటికి వెల్లవేసివుంది. గుమ్మాలకు రంగులు వేసి పసుపుకుంకాలు పెట్టివున్నాయి. వాడిన తోరణాలు కన్పిస్తున్నాయి. గుండెలు కొట్టుకుంటూవుండగా ఆమె యింటిలోపలికి ప్రవేశించబోయాడు. కాని అతన్ని చూసిన నిర్మల తలుపు తపమని మూసివేసింది. అతను నిర్విణ్ణుడయ్యాడు. దానికి కారణం ఆమె తలుపులు మూయడం కాదు, ఆమె మెళ్లో తెలుక్కున మెరిసిన మంగళసూత్రాలు. అక్కడ నిలబడలేకపోయాడు కాళ్లు యీడ్చుకుంటూ ఇంటికివచ్చాడు మాటలసందర్భంలో మామయ్య చెప్పాడు—నిర్మలకు అనుకోకుండా సంబంధం వచ్చిందనీ, అంతవరకు పెళ్ళి అంటే వైముఖ్యం ప్రదర్శించిన నిర్మల పెళ్ళికి అంగీకరించిందనీ, వరుడు అంత అందగాడు కాకపోయినా హైదరాబాద్ లో మంచి ఉద్యోగం చేస్తున్నాడని చెప్పాడు.

ఆనంద్ కు అంతా నిజమనిపించలేదు. తనను యింతగా ప్రేమించినట్లు నటించిన నిర్మల ఎందుకు యీ పెళ్ళికి ఒప్పుకుంది? తనకన్నా అతను ఆమెను ఎక్కువ సుఖపెట్టగలడా?... తనను మోసగించిన స్వార్థపరురాలుగా అతను కమలమీద ద్వేషం పెంచుకున్నాడు

మర్నాడు మామయ్య మళ్ళీ తనకూతుర్ని పెళ్ళిచేసుకోమన్నప్పుడు ఆనంద్ అంగీకరించాడు.